# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం07 ఫిబ్రవరి2025

Digital Edition


## 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' రాజ్యాంగబద్ధం కాదు

ప్రజా గొంతుక డెస్క్ కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధమని, ఇది సాధ్యం కాదని ఈ ప్రణాళిక సమాఖ్య వ్యవస్థపై దాడి అవుతుందని తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ అన్నారు.ప్రతిపాదన సమాఖ్య వాదానికి ఇచ్చిన రాజ్యాంగపు ప్రాథమిక నిర్మాణాన్ని" ఉల్లంఘిస్తుందని ఆరోపించారు. కేరళ పత్రిక 'మాతృభూమి' అంతర్జాతీయ అక్షరాల ఉత్సవం ఆరవ ఎడిషన్ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇటువంటి వ్యవస్థలో పార్టీలు పొత్తులు మారడం, లేదా విశ్వాసం కోల్పోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతే తదుపరి ఎన్నిక కోసం రాష్ట్రం జాతీయ ఎన్నికల కోసం వేచి చూడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.





## కాంగ్రెస్ 'జై భీమ్' నినాదం అందుకే!

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు ప్రధాని నరేంద్ర మోడీ.కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఫ్యామిలీ ఫస్ట్ అనేది విధానమని ప్రధాని మోడీ విమర్శించారు. అందుకే ఆ పార్టీతో సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ సాధ్యం కాలేదన్నారు. ఆ పార్టీ నుంచి అది ఆశించడం కూడా తప్పేనని చురకలంటించారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పాలించినా.. ఆ కాలంలో మరో విధానం ఆలోచించే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చిందని విమర్శించారు. ప్రజల కళ్లకు గంతలు కట్టి అధికారాన్ని కాపాడుకున్నారన్నారు ప్రధాని మోడీ.తమ ప్రభుత్వ హయాంలో కేవలం దేశ ప్రజల ప్రగతి కోసం సమయం కేటాయించడం జరుగుతోందన్నారు ప్రధాని మోడీ.

## హైవేపై అన్‌లిమిటెడ్ టోల్ పాస్‌లు

ప్రజా గొంతుక డెస్క్ భారత్ ఇప్పుడు అభివృద్ధి వైపు వేగంగా దూసుకెళ్తోంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద రోడ్ నెట్‌వర్క్ కలిగిన ఇండియాలో జాతీయ రహదారుల నిర్మాణం శరవేగంగా ఉంది.వాహనదారులకు ఉపశమనం కలిగించడానికి.. టోల్ వసూల్లలో సరళీకరణను సాధించడానికి కేంద్రం టోల్ పాస్‌ల జారీలో కొత్త విధానం తీసుకురానుంది. ఇందులో వార్షిక టోల్ పాస్‌లు, లైఫ్ టైం టోల్ పాస్‌లు జారీ చేయడానికి సంకల్పించింది.వార్షిక ప్లాన్ కింద ఏడాది 3000 రూపాయలు, లైఫ్ టైం టోల్ పాస్ (15 సంవత్సరాలు) కోసం రూ. 30,000 చెల్లించాల్సి ఉంటుందని రోడ్డు రవాణా %డ% రహదారుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం 340 రూపాయలకు నెలవారీ టోల్ పాస్ అందుబాటులో ఉంది. ఈ లెక్కన తీసుకుంటే ఏడాదికి రూ. 4080 చెల్లించాలి. కానీ ఏడాదికి టోల్ పాస్ తీసుకుంటే.. 1080 రూపాయలు ఆదా చేయవచ్చు.





## స్థానిక సంస్థల ఎన్నికలు..

## సీఎం కీలక ఆదేశాలు

ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అత్యధిక గ్రామాలు ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదేనని చెప్పారు.గ్రామాల్లో హామీల అడుగుకు ముందడుగు వేయాలని ఆదేశించారు. సీసీ రోడ్లు, ఆలయాలు, నిర్మాణ అనుమతులకు నిధుల మంజూరుకు మంత్రుల అనుమతి కోరాలన్నారు. మరోవైపు బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల పదవులు కేటాయించే బాధ్యతను వారికే అప్పగించారు.ఇటీవలే అసెంబ్లీ కులగణన, ఎస్సీ వర్గకరణ నివేదికను అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఈనెల 15న నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అధికారికంగా ఎప్పుడు వెల్లడిస్తుందో వేచి చూడాలి మరీ.



## కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అగ్ర నేతల వార్నింగ్!

ప్రజా గొంతుక డెస్క్ లైన్ దాటితే వేటు తప్పదని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్ ఛార్జ్ దీప దాస్ మున్షీ ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా చర్చించుకోవాలని సూచించినట్లు సమాచారం. పార్టీపై బహిరంగంగా విమర్శలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయనిస్పష్టం చేసినట్లు సమాచారం.





## 40 వేల మంది ఉద్యోగుల రాజీనామా సంచలనం..

ప్రజా గొంతుక డెస్క్ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ నిర్ణయాలు కొంత మందికి ఉపశమనం కల్పిస్తుంటే.. మరికొందరికి తీవ్ర నష్టాన్ని మిగిల్చుతున్నాయి.బై అవుట్ ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్ మెంట్ నుంచి ఉద్యోగులకు ఒక మెసేజ్ వెళ్లింది. దానిలో ఏముందంటే.. స్వచ్ఛందంగా తమ ఉద్యోగాలను వదులుకుంటే.. 8 నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోగా ఓ నిర్ణయానికి రావాలని కూడా అందులో పేర్కొలన్నారు. దీనిని ఎంచుకున్న వారికి సెప్టెంబర్ వరకు పనిచేయకుండానే జీతం. పొందవచ్చని చెబుతున్నారు.అయితే దీనికి వారు ఎలాంటి హామీల్లాంటికి ఇవ్వలేదని అక్కడి ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులకు స్పష్టమైన హామీలేకపోవడంతో రాజీనామా చేయడానికి వెనకడుగు వేస్తున్నారు. అయితే.. నేడు 40 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామాలు సమర్పించడం సంచలనంగా మారింది.

## ఉచిత రేషన్‌పై కొత్త నిబంధనలు..


### ఐటీ చెల్లిస్తే అర్హత లేదు!




ప్రజా గొంతుక డెస్క్ ఉచిత రేషన్ పొందుతున్న వారిలో అనర్హులను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం కింద లబ్ధిదారుల ఎంపికను మరింత కఠినతరం చేయనుంది.ఇందులో భాగంగా ఆదాయపు పన్ను చెల్లించే వారికి ఇకపై ఉచిత రేషన్ అందించబోమని ప్రభుత్వం యోచిస్తోంది.లబ్ధిదారుల ఆధార్, పాన్ నంబర్ల ఆధారంగా వారి ఆర్థిక స్థితిని విశ్లేషించి, వారు నిజంగా ఉచిత రేషన్‌కు అర్హులా? అనర్హులా? అనే విషయాన్ని ప్రభుత్వం నిర్ధారించనుంది. ఈ వివరాలను ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ విభాగం ఆదాయపు పన్ను శాఖతో పంచుకుంటుంది. అక్కడి నుండి వచ్చే డేటాను ఆధారంగా చేసుకుని రేషన్ అర్హతను తిరిగి పరిశీలించనున్నారు.ప్రక్రియ ద్వారా అనర్హులను గుర్తించి, ఉచిత రేషన్ లబ్ధి పొందడాన్ని నిలిపివేయాలని కేంద్రం కసరత్తు చేస్తోంది

## కేంద్రమంత్రులతో కేటీఆర్ భేటీ

ప్రజా గొంతుక డెస్క్ యూజీసీ నిబంధనల మార్పు గురించి తమకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇందులో భాగంగానే తాము కేసీఆర్ సూచన మేరకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్టు కేటీఆర్ తెలిపారు.కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు కలిశారు. భేటీ అనంతరం ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..'కేసీఆర్ సూచన మేరకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశాం. యూజీసీ నిబంధనల మార్పు గురించి మా పార్టీ అభిప్రాయాన్ని కేంద్రానికి తెలిపాము. యూజీసీ నిబంధనల మార్పు గురించి మాకు అభ్యంతరాలు ఉన్నాయి. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా సెర్చ్ కమిటీలను రాష్ట్ర గవర్నర్‌కి బాధ్యతలు ఇవ్వడం సరికాదని చెప్పాము. వీసీలుగా నిష్ణాతులు ఉండాలని సూచించినట్టు తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

కన్నం చిరంజీవి ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



దుగ్గొండి మండలంలోని పలు గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ 2.53 కోట్ల నిధులను మంజూరు చేసింది దుగ్గొండి మండల అభివృద్ధికి సహకరిస్తున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వానికి దుగ్గొండి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నం చిరంజీవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా మండలాన్ని అభివృద్ధిలో నడిచేందుకు ఎమ్మెల్యే సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో దుగ్గొండి మండలంతో పాటు గ్రామాలు కూడా అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కృష్ణవేణి పాఠశాలలో కూరగాయల,పూల, పండ్ల, వ్యాపారులుగా అలరించిన చిన్నారులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం :(హాలియా) ఫిబ్రవరి:06



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ స్థానిక కృష్ణవేణి పాఠశాలలో కూరగాయల మరియు పూల,పండ్ల, వ్యాపారులుగా చక్కటి వేషధారణతో రైతులుగా చిన్నారులు చాలా చక్కగా అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు



# న్యాయవాది గంధం శివ పై పోలీసుల దాడికీ నిరసనగా విధుల బహిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట కోర్టు లో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు.న్యాయవాది గంధం శివ పై పోలీసులు అకారణంగా దాడి చెసి కొట్టారని అట్టి పోలీసులను వెంటనే విదులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి,కార్యదర్శి శిలువేరు కిరణ్ కుమార్, ఏ జి పి కోడిదెల సంజయ్ కుమార్,సీనియర్ న్యాయవాదులు తండ సారంగపాణి,తొగరు చెన్నారెడ్డి,దొంతి సాంబయ్య,మోటురి రవి,ఠాకూర్ సునీత,అంబటి రాజ్ కుమార్,జన్ను మహేందర్,కంసాని అశోక్,నాగుల రమేష్,కందకట్ల వీరేష్ తదితరులు ఉన్నారు.



# ట్రస్మా ఆధ్వర్యంలో లిటరల్ స్పోర్ట్స్ మీట్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ చౌరస్తా మున్సిపల్ గ్రౌండ్ వద్ద తెలంగాణ రికగనైస్డ్ స్కూల్ మానేజ్మెంట్ అసోసియేషన్ ( ట్రస్మా ) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లిటరల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి,కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఎమ్ఈఓ జెమిని కుమారి,ట్రస్మా జిల్లా అధ్యక్షులు నాగరాజు,జనరల్ సెక్రటరీ పరశు రాం,మండల అధ్యక్షులు శ్రీనివాస్ చారీ,తిరుపతి రెడ్డి,నర్సి రెడ్డి,శ్రీకాంత్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,సందీప్ గౌడ్,మహేష్,శివ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలకు పరిష్కారానికి కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను తదితర కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను అందజేశారు.



# బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ను సన్మానించిన రాణ ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

భారతీయ జనతా పార్టీనర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన వడ్డేపల్లి నరసింహరాములు పూలమాల వేసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి పార్టీ కి మరిన్ని సేవలు అందించాలని కోరిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఇట్టి కార్యక్రమం లో.... పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ నాయకులు మనీష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాదారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ చిన్న), కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, కొంపెల్లి రాజేందర్, పొనుగోటి రవీంద్ర చారి, మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ విజయ్ సింగ్ జిల్లా, వరంగంటి రాజ్ కుమార్, నిశాంత్, రాము వరంగల్ జిల్లా యువమోర్చా నాయకులు కొంకీస విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# రావుల నరేంద్ర కుమార్ ను వరించిన భద్రాచల నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ పదవి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్న వెంకటాపురం మండల నివాసి రావుల నరేంద్ర కుమార్ కు వరించిన భద్రాచలం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి.రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరగిరి ప్రీతం,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డబ్బేటి రమేష్ చేతుల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరియాల రవికుమార్,ములుగు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దాసరి సుధాకర్ సమక్షంలో నియామక పత్రాన్ని అందుకున్న రావుల నాని.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ సుదీర్ఘకాలం పార్టీకి పనిచేసినందుకు తగిన గుర్తింపు లభించిందని,కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ వారిని ఎవర్ని విస్మరించదని తెలియజేశారు.ఈ సందర్భంగా రావుల నాని మాట్లాడుతూ భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరియాల రవి గారికి,ములుగు జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దాసరి సుధాకర్,కాంగ్రెస్ నాయకులు కిరణ్ కుమార్ వర్మ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి

భువనగిరి ఫిబ్రవరి 6 ప్రజా గొంతుక ప్రతినిధి.



ఇటీవల సూర్యపేటలో.కుల దురహంకార హత్యకు గురైన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల్లో నిందితులకు శిక్ష పడే విధంగా చేయాలని బంటి భార్య భార్గవికి,తండ్రికి రక్షణ కల్పించాలని కోరుతూ గురువారం బంటి కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి వినతిపత్రం అందజేసిన కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి మాల మహానాడు రాష్ట్ర నాయకులు తల్లమల్ల హస్సన్,వీర్జాల వేణు,కట్ట సైదులు కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి తదితరులు. పాల్గొన్నారు

# ఉద్యమకారులను మోసం చేస్తే చరిత్ర క్షమించదు

దేగల పాండు యాదవ్ భువనగిరి ఫిబ్రవరి 6 ప్రజా గొంతుక.ప్రతినిధి




తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను మోసం చేస్తే చరిత్ర క్షమించదని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేగల పాండు యాదవ్ అన్నారు. ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకుంటామని గుర్తిస్తామని చెప్పి నేటికీ 15 నెలలు అవుతున్నప్పటికీ నేటి వరకు ఉద్యమకారుల ఊసే లేదని ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని అన్నారు అధికారులు ఎక్కడికి వెళ్లినా ప్రజలు అడుగడుగునా నిలదీస్తున్నారని ఇది కాదా ప్రజా వ్యతిరేకతని ఆయన అన్నారు ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులను గుర్తించడానికి జైలు డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ ఇంటిలిజెంట్ వారికి ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# ఆర్. శేఖర్ గౌడ్ గొప్ప మనసుకు హృదయపూర్వక అభినందనలు!

ప్రజా గొంతుక న్యూస్ రంగారెడ్డి జిల్లా బ్యూరో



జాతీయ పక్షి నెమలిని గమనించి, తగిన అధికారులకు సమాచారం అందించి దానిని రక్షించేందుకు సహకరించిన ఆర్. శేఖర్ గౌడ్ నిజంగా ప్రశంసనీయం.ప్రకృతి పరిరక్షణకు, జీవ వైవిధ్య సంరక్షణకు సమాజంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలి. సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ గౌడ్ , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.డి. జాకీర్ హుస్సేన్, స్పందించి నెమలిని రక్షించడం మరియు దాని సంరక్షణకు చర్యలు తీసుకోవడం ఎంతో ప్రశంసనీయం.జీవ వైవిధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమే.పర్యావరణ పరిరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ నిర్వర్తించాలి.వన్యప్రాణులను రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలిప్రతి గ్రామంలో ప్రజలు సహకరించి, ప్రకృతిని కాపాడేందుకు ముందుకు రావాలి.ఇలాంటి ఉదాహరణలు మరింత మందిని ప్రేరేపించాలి. ఆర్. శేఖర్ గౌడ్,చేసిన గొప్ప పని అందరికీ స్ఫూర్తిగా మారాలని ఆకాంక్షిస్తూ, ఆయన సేవాభావానికి మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం! ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బ.సుదర్శన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగ స్వామి ని కలిసిన

నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



విశాఖపట్నం జిల్లా, ఫిబ్రవరి 06 (గురువారం): నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్, అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగ స్వామి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ, ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మత్యలింగ స్వామి సేవలు అపూర్వమైనవని కొనియాడారు. పాడేరు, పాలకొండ, పార్వతీపురం, అనంతగిరి, అరకు లోయ, రంపచోడవరం వంటి ప్రాంతాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి నిస్వార్థంగా సేవ చేస్తున్న ఎమ్మెల్యేని ప్రత్యేక అభినందించారు.ఒక జడ్పిటిసి స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి, ప్రజలకు అన్నదమ్ముడిగా నిలుస్తూ ప్రజాసేవ చేస్తున్న మత్యలింగ స్వామి గారి సేవా భావం అందరికీ ఆదర్శమని నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం అభిప్రాయపడింది.ఈ సందర్భంగా మంగళపెల్లి హుస్సేన్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో హ్యూమన్ రైట్స్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. అలాగే, తెలంగాణ రాష్ట్రంలోని సీతక్క గారి సేవల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థాన ఆహ్వానం

గోటి తలంబ్రాల దీక్షలో తెలంగాణ నుండి రామకోటి సంస్థకు చోటు
26 సంవత్సరాల కృషి, పట్టుదలను గుర్తించి కల్పించిన అవకాశం



భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటితో ఓలిచిన తలంబ్రాలు మాత్రమే వాడుతారు. ఈ గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనేందుకు కొన్ని ధార్మిక సేవా సంస్థలకు చోటు కల్పించారు. అందులో తెలంగాణ రాష్ట్రం నుండి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు ముచ్చటగా మూడోసారి అవకాశం కల్పించింది భద్రాచల దేవస్థానం. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలనుండి మేము చేస్తున్న నిర్విరామ కృషి, పట్టుదల గుర్తించి ఈ అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. గత 2సంవత్సరాల నుండి గోటి తలంబ్రాల్లో పాల్గొనే అవకాశం రావడం ఒక సారి 20కిలోలు, ఇంకోసారి 150కిలోల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే రామనామ స్మరణ చేయించి ఓలిపించి భక్తితో కళ్యాణానికి అందించామని తెలిపారు. గత సంవత్సరం కన్న ఈ సారి ఎక్కువ గోటి తలంబ్రాలు అందజేస్తామని భద్రాచల దేవస్థానం తెలపడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే భద్రాచలం వెళ్ళనున్నట్లు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్







మధిర మండలం మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఆరోగ్య ఉప కేంద్రాలలో డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో మహాత్మగాంధీ వర్ధంతి సందర్భముగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో నలుమూల గ్రామాలలో కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించడం జరిగినది. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం మాటూరు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో కుష్టు నిర్మూలన నోడల్ పర్సన్ మరియు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి పర్యవేక్షణ చేస్తూ కుష్ట వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కుష్టు వ్యాధి మైకో బాక్టీరియం లెప్రియ్ అనే బ్యాక్టీరియా వల్ల వచ్చు వ్యాధి ఈ వ్యాధి సహజ చర్మపురంగు కంటే రాగి రంగు కలిగి ఉంటుంది అలాగే ఉన్న చర్మం మచ్చులపై స్పర్శ ఉండదు .దేహంలో ఏ ప్రదేశంలో నైనా రావచ్చు నరాలకు చర్మానికి సోకుతుంది కుష్టి వ్యాధి నెమ్మదిగా బహిర్గతం కావటానికి మూడు నుంచి ఐదు సంవత్సరాలు పట్టవచ్చు ఈ వ్యాధి ఎవరికైనా రావచ్చు లింగభేదం అంటూ ఏమీ ఉండదు అలాగే వంశపారపర్యం కాదు శాపము కాదు ఈ వ్యాధిని 6 నెలల నుండి 12 నెలలో బహుళ ఔషధ చికిత్సతో నయం చేయవచ్చు .ఈ వ్యాధిగ్రస్తులు సామాజిక జీవితం గడపవచ్చు ప్రారంభ దశలో గుర్తించి అంగవైకల్యం కాకుండా చూడవచ్చు. పై విషయాలన్నింటినీ ప్రజలందరికీ ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరబాబు లెప్రసీ నోడల్ పర్సన్ శరత్ బాబు హెచ్ వి నిర్మల జ్యోతి యం ఎల్ ఎహె పి ప్రదీప్ మరియు ఏఎన్ఎంలు ఆశాలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన పై సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



మధిర మండలం ఎంపీడీవో వారి కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పీ హెచ్ సి మాటూరుపేట పీహెచ్ సి దెందుకూరు మరియు పి పి యూనిట్ మధిర వైద్యాధికారుల సమక్షంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పై మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం అవడం జరిగినది ఈ సమావేశంలో చర్చించిన విషయాలు ఒకటో సంవత్సరం నుండి 19 సంవత్సరాల ఆడ మగ పిల్లలలో ఉండే రక్తహీనత బుద్ధిమాంద్యం కలగజేస్తాయి కారణం నులిపురుగులు అనేవి మట్టిలో ఉండి పిల్లలు బహిర్భూమికి వెళ్ళినప్పుడు లేదా మట్టిలో ఆడినప్పుడు ,చేతులు శుభ్రత పాటించక,బాత్రూం కి వెళ్ళినప్పుడు చెప్పులు వాడక వచ్చే అవకాశం ఉంది నులి పురుగు ఉన్న పిల్లలు స్నేహితులతో బంధువులతో హుషారుగా ఉండలేరు ఆడలేరు చదువుకోనో లేరు సపరేట్గా ఉంటారు. అటువంటి పిల్లల కోసం భారత ప్రభుత్వము భారతదేశమంతటా ఒకేసారి నులిపురుగుల మాత్రలు 400 ఎంజి ఇవ్వడం జరుగుతుంది. అందువల్ల వాతావరణంలో ఉండే పురుగులను ఒకేసారి చంపవచ్చును ఈ మాత్రలను అంగన్వాడి సెంటర్లో ప్రైమరీ స్కూల్లో హైస్కూల్లో ,ప్రైవేట్ స్కూళ్లలో కాలేజీలలో ఇవ్వడం జరుగుతుంది. బడి మానేసిన పనికి పోయే పిల్లలు 19 సంవత్సరాల లోపు ఉన్న వాళ్ళందరూ అంగన్వాడి సెంటర్లో నులిపురుగుల మాత్రలు అందజేస్తారు. ఈ మాత్రలు వేసుకోవడం వల్ల ఎటువంటి సైడ్ ఇన్ఫెక్షన్స్ ఉండవు ఒకవేళ పిల్లవానికి నులిపురుగులు ఉన్నట్లయితే కొంచమంతా అలసట నీరసం ఉంటుంది గాలి తగిలే ప్రదేశంలో కూర్చోబెట్టి గ్లాసు మంచినీళ్లు ఇచ్చి ఒక పది నిమిషాలు ఉంచినట్లయితే ఆరోగ్యం కుదుటపడుతుంది రెండు సంవత్సరముల నుండి మూడు సంవత్సరముల వరకు సగం మాత్ర ఆ పైబడిన వారికి పూర్తి మాత్ర నెమలి కోరిక మింగ వలెను అని ప్రజలకు తెలియపరచి వారి పిల్లలందరికీ నులిపురుగుల మాత్ర ఆల్బెండజోల్ 400 యం జి మధ్యాహ్నం భోజనం అయిన తర్వాత అందించవలెను హాస్టల్ లో ఉన్న వంటవాళ్లు పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు టీచర్స్ అందరూ ఏసుకొని రక్తహీనత భారీ నుండి తప్పించుకొని ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడే విధంగా కృషి చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పృధ్వి నాయక్ వీరబాబు నిరోష మరియు ఎంఈఓ ప్రభాకర్ రావు ఐసిడిఎస్ సి డి పి ఓ బాల త్రిపుర సుందరి, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు హెచ్ ఈ ఓ శరత్ బాబు హెచ్ ఎస్ కొండయ్య మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# యార్లగడ్డ వరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాధం.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

బోనకల్ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన యార్లగడ్డ వర్మమ్మ కుటుంబసభ్యులను తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధం స్థానిక నాయకులతో కలసి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సంతాప సానుభూతి తెలిపారు. పరామర్శించిన. వారిలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ,మండల నాయకులు మరీదు భరకయ్య బండి రామరావు మండేపూడి గొర్కే తదితరులు పాల్గొన్నారు.

# క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో కుష్టి వ్యాధి పై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక ప్రతినిధి //కాల్వ శ్రీరాంపూర్




మహాత్మా గాంధీ వర్ధంతినీ పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పక్షము రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా కుష్టి వ్యాధి పై అవగాహన సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా శ్రీరాంపూర్ మండలం లోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలోపెద్దపెల్లి జిల్లా డిప్యూటీ పార మెడికల్ ఆఫీసర్ బి.దేవిసింగ్ హెల్త్ ఏ క్షేటెన్షన్ ఆఫీసర్ కె. శ్రీనివాస్ వినీత్,పి.హెచ్.సి. శ్రీరాంపూర్ ఎస్ భాగ్యలక్ష్మి పబ్లిక్ హెల్త్ నర్స్ వారి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల్లాహ్ అయాజ్,సీఈవో సయ్యద్ తహబిలాల్,ఎండి జమీరుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఇది వచ్చే ముందు వచ్చిన తరువాత ఎలాంటి లక్షణాలు ఉంటాయో విద్యార్థులకు వివరించారు. ఇది తెల్ల మచ్చగా ఉండి రాగి కలర్లో వుంటుందని దీనిపైన వెంట్రుకలు వుండవని చెమట నిలువ దని వారన్నారు. ఎలాంటి లక్షణాలు ఎవరికైనా కనబడితే వెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో చూపించుకుంటే ఉచితంగా ట్రీట్మెంట్ ఇస్తారని తెలియజేశారు. ఈ విషయాలను మీరు మీ బంధువులకు స్నేహితులకు మీ ఇంటి చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులకు బోధించారు. దీనిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు పుష్టి కరమైన ఆహా రము తీసుకోవాలని సమయం తప్పకుండా వ్యాయామ చేయాలని తద్వారా వ్యాధి నిరోకశక్తి పెరిగి తద్వారా దీని బారి నుండి రక్షించుకోవచ్చు నీ అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎస్ సరోజన ఏఎన్ఎం శ్రీరాంపూర్ ఎస్ మౌనిక ఆశ వర్కర్ శ్రీరాంపూర్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ నసిర్ , అకడమిక్ ఇన్చార్జి జాఫర్ జర్నలించార్జి షబీనా మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థులు ఎంపిక

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం :(హాలియా) ఫిబ్రవరి:06



రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థులు ఎంపికగత నెల జనవరి 27న జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ సీనియర్ పోటీల్లో దేవరకొండలో జరిగిన సెలక్షన్లో ప్రతిభ కనబరిచి ఈనెల ఫిబ్రవరి 7, 8, 9 ,10, తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు వరంగల్ జిల్లాలో బొల్లికుంటలో జరిగేపోటీల్లో పాల్గొంటున్న ఆర్ దత్తు పదవ తరగతి.బి అరవింద్ పదవ తరగతి,విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు డైరెక్టర్ ఉన్నం శీను బాబు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ వైస్ ప్రిన్సిపల్ ఎండి కరీం వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులని ఈ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని సందర్భంగా అభినందించారు.

# ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ పిసిసి సభ్యులు కొప్పుల వేనారెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా
పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అన్న ప్రసాద వితరణ

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 6) సూర్యాపేట:



ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలని మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పీసీసీ సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనా రెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 200 మంది రోగుల సహాయకులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ప్రియ శిష్యునిగా కొప్పుల వేనారెడ్డి సుదీర్ఘకాలంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. పెళ్లిరోజు వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్రంగి రవి, సాజిద్, కొత్త పవన్, సైదులు, అడ్వకేట్ బత్తిని వెంకటేశ్వర్లు, భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము, వెంపటి శబరి, దోగుపర్తి సతీష్, బికుమల్ల కృష్ణ, తెరటపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వేణుధ రెడ్డి జన్మదిన వేడుకలు.

ప్రజాగొంతుక న్యూస్ ఫిబ్రవరి 06,కొండమల్లేపల్లి





మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో వేణుధర్ రెడ్డి అభిమానులతో కలిసి కేక్ కటింగ్ చేసి తదనంతరం పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కైసర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, వార్డు సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ వయు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## "ముఖ్యమంత్రి సొంత జిల్లాలో పట్టించుకోని విద్యాశాఖ అధికారులు"

– తెలంగాణ జాగృతి షాద్ నగర్ నియోజకవర్గం మాజీ కన్వీనర్ ఎండి ముస్తఫా

ప్రజా గొంతుక /రంగారెడ్డి బ్యూరో




తెలంగాణ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో జరిగిన విద్యార్థి మరణ ఘటనపై ప్రభుత్వ అధికారులు, ముఖ్యంగా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమని మాజీ కన్వీనర్ ఎండి ముస్తఫా అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం %ఐ% గురుకుల పాఠశాలల్లో పరిస్థితితల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తాయని నమ్మి తమ పిల్లలను పంపుతున్నారు.కానీ, సరైన వసతి సదుపాయాలు, పరిశుభ్రత, పోషకాహార భోజనం లేకపోవడం వల్ల అనేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.గత కొంత కాలంగా గురుకులాల్లో తీవ్ర సమస్యలు బయటపడుతున్నాయి, అయితే వాటి పరిష్కారానికి ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రభుత్వానికి డిమాండ్లువిద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలి. క్యాబినెట్ విస్తరణలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యా రంగాన్ని బలోపేతం చేయాలి.ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తల్లిదండ్రులకు ప్రభుత్వం తక్షణమే ?50 లక్షల నష్టపరిహారం ప్రకటించి అందజేయాలి.తెలంగాణ సీఎం స్వయంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించాలి.ఈ సంఘటన తెలంగాణలో విద్యా రంగం ఎంత వెనుకబడి ఉందో నిరూపిస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కల్పించే చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ జాగృతి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## గంజాయి,డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలి డి వై ఎ ఫ్ ఐ.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం :ఫిబ్రవరి:06




డి వై ఎ ఫ్ ఐ.ఆధ్వర్యంలో సే టు నో డ్రగ్స్ అనే ప్రచారంతో కూడిన క్యాలెండర్ను హాలియా లో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఆవిష్కరించి మాట్లాడుతూ డివైఎఫ్ఐ గా గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం యువతని చైతన్యం చేయడం కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు ఈ గంజాయి డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడానికి ప్రభుత్వంతో పాటు డివైఎఫ్ఐ గా కృషి చేయడం జరుగుతుందన్నారు దానిలో భాగంగానే సే నో టూ డ్రగ్స్ అన్ని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్యాలెండర్లు రూపొందించడం జరిగిందన్నారు డివైఎఫ్ఐ గా అందరికి విద్య ఉపాధి కల్పించాలని పోరాటాలు నిర్వహిస్తూనే గంజాయి, డ్రగ్స్ అరికట్టి యువత ను చైతన్యం చేయడానికి ప్రయత్నం చేస్తుంది అన్నారు. మారుమూల గ్రామంలోకి కూడ విస్తరించిన ఈ మహమ్మారి ని తరమడానికి అందరు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు తరి రామక్రిష్ణ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, వర్షిత్,కార్తీక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి సోమనర్సయ్యను నియమించాలి

డివిజన్ల వారీగా ముఖ్య పదవులను కేటాయించాలి పలువురు ఆర్యవైశ్య ప్రముఖుల డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 6) సూర్యాపేట జిల్లా



ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి సోమ నరసయ్యను నియమించాలని జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా కోదాడకు చెందిన వెంపటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నికకు సహకరించామని తెలిపారు.అదే విధంగా సంఘంలో రెండో ముఖ్య పదవి అయిన ప్రధాన కార్యదర్శి పదవిని సూర్యాపేట డివిజన్ కి కేటాయించాలని కోరారు. వర్తక వ్యాపార పరంగానే కాకుండా అన్ని రకాలుగా ముఖ్య కేంద్రమైన జిల్లా కేంద్రంకుఅనేక మంది బీద, పేద ఆర్యవైశ్యులు వచ్చి ఇక్కడి ప్రముఖుల సహాయ సహకారాలు పొందుతున్నారని తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య ప్రముఖులు అందరూ పట్టణంలో జరిగే అన్ని కార్యక్రమాలకు చేయూతనిచ్చి అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. పలు ముఖ్య విషయాలను పరిగణలోకి తీసుకొని ప్రధాన కార్యదర్శి పదవిని తాము కోరుకున్న విధంగా కేటాయించాలని అన్నారు.అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు అందిస్తున్న ఇమ్మడి సోమ నరసయ్యకు ప్రధాన కార్యదర్శి పదవిని కేటాయించడం సబబుగా తాము భావిస్తున్నట్లుగా తెలిపారు.తమ అభిప్రాయాలను గౌరవించి జిల్లాలో సంఘ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.సూర్యాపేట డివిజన్ కు ప్రధాన కార్యదర్శి పదవిని కేటాయించకపోతే తమ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సింగిరికొండ రవీందర్, తోట శ్యాంప్రసాద్, తాటికొండ సీతయ్య, మీలా వంశీ, మంచాల రంగయ్య, కలకోట లక్ష్మయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, పబ్బతి వేణుమాధవ్, వెంపటి పురుషోత్తం, రాచకొండ శ్రీనివాస్, వెంపటి శబరినాథ్, బిక్కు మల్ల కృష్ణ, గుండా శ్రీధర్, బెలిదే శ్రీనివాస్, వంగవీటి రమేష్, గుడుగుంట్ల విద్యాసాగర్ చల్లా లక్ష్మయ్య, వెంపటి రవితేజ, చింత వెంకన్న, మంచాల శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, శ్రీరంగం రాము, కర్నాటి వంశీ,భాను తేజ, తప్పి అనిల్ కుమార్, బచ్చు పురుషోత్తం, పెనుగొండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## హాలియా ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి ఒకలక్ష నూటపదహార్లు విరాళం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా:ఫిబ్రవరి:06

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవస్థానం నిర్మాణానికి ఎం సి ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు నల్గొండ చంద్రయ్య మంగమ్మల జ్ఞాపకార్థం 1,00,116 రూపాయల విరాళాన్ని గురువారం ఆలయ చైర్మన్ మేడిపల్లి మోహన్ రావుకు అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయం అందజేయడం ఆనందంగా ఉందని, మును ముందు కూడా మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాకునూరి నారాయణ గౌడ్, గౌని రాజ రమేష్ యాదవ్, వడ్డె సతీష్ రెడ్డి, బాలరాజు యాదవ్, ఫౌండేషన్ సభ్యులు ఆకుల శీను, లోకసాని శీను, వనమాల కోటయ్య, చిటిమల్ల శివ, బండి కిరణ్, కేసాని రాజేష్, గుండ్ల సాయి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎం లను రెగ్యులరైజేషన్ చేయాలి

పోస్టులను పెంచాలనే డిమాండ్ చేస్తూ నిరసన కలెక్టర్ నారాయణ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు, ఏఎన్ఎం సంఘ ప్రతినిధులు ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో




ఈ నిరసనలో పాల్గొన్న నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఏకతాటిపై కదిలారు. ఏఐటీయూసీ నాయకులు, ఏఎన్ఎం సంఘ ప్రతినిధులు, ఇతర కార్మిక సంఘాల నేతలు కలిసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, రెండవ ఏఎన్ఎంలు గత 18 ఏళ్లుగా సమాజానికి విలువైన సేవలు అందిస్తున్నప్పటికీ, వారి భవిష్యత్తు ఇంకా అనిశ్చితిలో ఉందని అన్నారు. ప్రభుత్వ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఏఎన్ఎం సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ జయమ్మ మాట్లాడుతూ, రెగ్యులరైజేషన్ లేకపోవడం వల్ల రెండవ ఏఎన్ఎంలకు పెనుముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అమలు చేసి, రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని కోరారు.కలెక్టర్ నారాయణ రెడ్డి సమస్యను సానుకూలంగా పరిగణిస్తామని, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.ఆందోళన అనంతరం నాయకులు, ఉద్యోగ సంఘ ప్రతినిధులు భవిష్యత్తులో ఇంకా ఉద్ధృతమైన ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు.

## జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)





జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి 3వ తేది నుండి 6 వ తేది వరకు సిద్దిపేట్ జిల్లా రాజ్ గోపాలపేట్ లో ఉన్న ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది.వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ . డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్, సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ, ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు అందులో జిల్లా ఎస్పీ,అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ శిక్షణలో నేర్పించిన మెలకువలను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినదించారు.ఈ శిక్షణలో బాగంగా జిల్లా అదనపు ఎస్పీ.ఎస్. మహేందర్,మరియు తూప్రాన్ డీస్పీ. ఎస్. వెంకట్ రెడ్డ్,మరియు మెదక్ డీస్పీ. ప్రసన్న మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,మరియు డీసీఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ శేఖర్ రెడ్డి మరియు అల్లదుర్గ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ .రేణుక రెడ్డి, మరియు తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ మరియు రామాయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్ మరియు నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జనా రెడ్డి ఆర్ ఐ శైలెందర్ మరియు జిల్లాకు చెందిన ఎస్ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


## సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి

**సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం**

**తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ఏకగ్రీవంగా ఎన్నిక**

**ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):**





సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపీనాథ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి (ప్రజాగొంతుక):

ప్రజల క్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన శ్రీమతి షేక్ సమీరా బేగం అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా 2,50,000/- రూపాయల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ సందర్బంగా గురువారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఆయన నివాసంలో మాజీ కార్పొరేటర్ శ్రీ పగడాల బాబు రావు తో కలిసి చెక్కును అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.

# బిజెపి బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ రెడ్డిని గెలిపించండి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశం లో భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూఫిబ్రవరి 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరపున బలపరిచిన సరోత్తమరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులను కోరుచున్నామని.అన్నారు.జాతీయ భావాలను కలిగిన ప్రతి ఒక్కరు సరోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయులని పత్రిక అమ్ముకంగా కోరుతున్నామని, గతంలో అనేక సంఘాల నాయకులకు ఓట్లు వేసి గెలిపిస్తే నేటికీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించలేకపోయారు అందరికీ సుపరిచితులు ఉపాధ్యాయ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి పులి సరోత్తమరెడ్డి మాత్రమే సమస్యలను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే సామర్థ్యం ఉన్న ఏకైక అభ్యర్థి ప్రస్తుతం పరిస్థితులలో సునాయసంగా గెలువబోయే సరోత్తమరెడ్డి కి ఓటు మీతో పాటు మీ మిత్రులతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసే దిశగా ప్రయత్నించి జాతీయ వాదాన్ని పెంపొందింప చేయాలని ప్రతి ఒక్క ఉపాధ్యాయులను మనస్ఫూర్తిగా ఈ పత్రిక ముఖంగా కోరుతున్నామని అన్నారు.ఈ య్నొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూల బిక్షం గౌడ్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ చినుకాని మల్లేశం యాదవ్ కంచర్ల గోవర్ధన్ కట్ట కృష్ణ ఉబ్బు బుచ్చయ్య దిండు భాస్కర్ పబ్బు వంశీ అల్మాస్పేట గౌతమ్ ఉస్కాగుల నాగరాజు వనం ధనంజయ్ బద్ద రవీందర్ చిన్నగొని శివప్రసాద్ దూసరి శివ సాయి బుడ్డ సురేష్ రాధారపు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన గండ్ర జ్యోతి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (ఫిబ్రవరి 6)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో మాజీ సర్పంచ్ గోలి నారాయణరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి గురువారం గోలి నారాయణరెడ్డి దశదిన కర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు నారాయణరెడ్డి కుమారుడు మాజీ సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డిని వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా వారితోపాటు కార్యక్రమంలో వారి వెంట శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, పసుల ప్రవీణ్ కుమార్,గాదె రాజేందర్,దాసి శ్రావణ్ కుమార్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, ముఖ్య నాయకులు కరుణ్ బాబు, గజ్జి రాజు, పోతుగంటి సుభాష్, మామిడి భాస్కర్, శంకర్, పసునూటి రాజయ్య ,సాంబయ్య, కర్రు రవి, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలిద్దాం

వినాయక నగర్ యుపిహెచ్సి ఏఎన్ఎం వి.మంగ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలిద్దాం అని వినాయక నగర్ యుపిహెచ్సి ఏఎన్ఎం వి.మంగ అన్నారు.గురువారం వాజపేయి నగర్ సబ్ సెంటర్, అంగన్వాడి ఆధ్వర్యంలో విద్యార్థినీలతో కలిసి నిలబడి ప్రతిజ్ఞ చేయించి, విద్యార్థినిలకు, కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక నగర్ యుపిహెచ్సి ఏఎన్ఎం వి.మంగ మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, చెవులు, వీపు, ఎదపై, నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మల రెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూత పడకపోవడం, ముక్కు దిబ్బడ, ముక్కు నుంచి రక్తం కారడం, కాళ్లు చేతులు తిమ్మర్లు, అరికాలు అరిచేతులలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించకపోవడం చేతుల నుంచి వస్తువులు జారిపోవడం చేతి వేళ్ళు కాళ్ళ వేళ్ళు వంకర్లు తిరగడం వంటి లక్షణాలు కలిగిన వారిని గుర్తించి వారికి సమీపంలోని వైద్య ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ చేస్తారని ఆమె అన్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా చర్మాన్ని నరాలను ప్రభావితం చేస్తుందన్నారు. కుష్టు వ్యాధి పై అవగాహన పెంచుకోవాలని వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను దూరం చేయాలన్నారు. వ్యాధిని ఆరంభ దశలో గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్ రాకుండా నివారించవచ్చు అన్నారు. చెర్రీంపై ఉన్న తెల్లని రాగి రంగు మచ్చలు కలిగి ఉండి స్పర్శన్ కోల్పోయి ఉన్నట్లయితే లేప్రోస్ లక్షణాలుగా ఉన్నట్లుగా భావించి దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలు సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రమాదేవి,ఆశ వర్కర్లు ఝాన్సీ,స్వరూప,యాక లక్ష్మి,సరిత,జ్యోతి,అంగన్వాడి ఆయా మంగమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ విద్యార్థి నీరజ్ ఆత్మహత్య ప్రైవేట్ స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలి

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యెంకనొళ్ల వెంకటేష్ ప్రజా గొంతుక /షాద్‌నగర్, ఫిబ్రవరి:



షాద్‌నగర్ పట్టణంలోని శాస్త్ర ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థి కోరమోని నీరజ్ ఆత్మహత్య ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ హృదాన్నికర సంఘటన పట్ల బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యెంకనొళ్ల వెంకటేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రైవేట్ స్కూల్‌ల మానసిక ఒత్తిడి %-% విద్యార్థులపై తీవ్ర ప్రభావంవిద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్న సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ర్యాంకుల పేరుతో విద్యార్థులపై స్కూల్ యాజమాన్యాలు ఒత్తిడి పెంచుతున్నాయి.స్కూల్ ప్రతిష్ఠ కోసం విద్యార్థులను కఠిన నిబంధనలకు లోబరుస్తూ మానసికంగా దెబ్బతీస్తున్నాయి.ఈ ఒత్తిడిని తట్టుకోలేక విద్యార్థులు జీవితాలను ఆత్మహత్యలతో ముగించుకోవడం హృదయ విదారకం.ప్రభుత్వం, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలి. నీరజ్ మృతికి బాధ్యులైన షాద్‌నగర్ శాస్త్ర ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై హత్యా కేసు నమోదు చేయాలని డిమాండ్, విద్య పేరుతో వ్యాపారం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ స్కూల్‌లు, కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలి ప్రైవేట్ విద్యాసంస్థలు మరణ శాపాలుగా మారకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేయాలి,విద్యార్థులకు హితవు,తొందరపాటు నిర్ణయాలు వద్దు జీవితం చాలా విలువైనదితల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు, క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోకుండా ధైర్యంగా ఎదుర్కొనాలి,సామస్యలు ఉన్నా, సమర్థంగా పరిష్కరించుకోవాలి,నీరజ్ కుటుంబానికి బీజేపీ తరపున ప్రగాఢ సానుభూతి,కోరమోని హరి భూషన్ కుటుంబ సభ్యులకు బీజేపీ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని కోరుతూ, పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని యెంకనొళ్ల వెంకటేష్ హామీ ఇచ్చారు.

# నీరజ్ మరణం అత్యంత బాధాకరం


బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో




బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ కుమారుడు నీరజ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తెలిసి తెలియని వయసులో క్షణికావేశంతో తీసుకున్న నిర్ణయం కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చింది. నిన్న పాఠశాలలో జరిగిన ఘటనపై పూర్తి దర్యాప్తు జరిపి పోలీసు వారు తగ చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు ఉమ్మడిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మిత్రుడు హరి భూషణ్ కి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సంగెం గ్రామ పంచాయతీలో లేఅవుట్ల అవకతవకలు అధికారుల తనిఖీ

ప్రజా గొంతుక,/కేశంపేట, ఫిబ్రవరి: కేశంపేట మండలం సంగెం గ్రామ పంచాయతీలో



అక్రమ లేఅవుట్ల అంశంపై అధికారుల తనిఖీ కొనసాగింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు షాద్‌నగర్ డివిజనల్ పంచాయతీ అధికారి మల్లారెడ్డి, మండల పంచాయతీ అధికారి కిష్టయ్య గ్రామపంచాయతీని సందర్శించి సంబంధిత రికార్డులను సీజ్ చేశారు.అధికారుల దర్యాప్తు %-% కఠిన చర్యల సూచన.గ్రామపంచాయతీలో అక్రమ లేఅవుట్లు నడుస్తున్నట్టు సమాచారం.దర్యాప్తులో అసంబద్ధమైన రికార్డులు ఉన్నట్లు గుర్తింపు.పంచాయతీ కార్యదర్శికి కఠిన సూచనలు %-% అక్రమ లేఅవుట్లకు అడ్డుకట్ట వేయాలని ఆదేశం. అక్రమ లేఅవుట్లు కొనుగోలు చేసే ముందు ప్రభుత్వ అనుమతులు చెక్ చేసుకోవాలి.అక్రమ లేఅవుట్లకు సంబంధించి ఎవరైనా మోసపోతే తక్షణమే అధికారులకు ఫిర్యాదు చేయాలి.ప్రభుత్వ నిబంధనలు పాటించని వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరిక,ఈ తనిఖీ తరువాత గ్రామ పంచాయతీలో మరిన్ని అక్రమాలు ఉన్నాయా అనే దిశగా దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# దశ దిన కర్మకు హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య





ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్): వరంగల్ తూర్పు రంగసాయిపేటలో మధ్యాహ్నం మాజీ మంత్రి మరియు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ శ్రీ బోలుగుడ్డు సారయ్య ఇంటికి వెళ్లి మరణించిన సతీమణి కీ.శే బోలుగోడ్డు విమలదేవి దశ దిన కర్మకు హాజరైనారు.ముందుగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించి,శ్రద్ధాంజలి ఘటించారు.వారితో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ బోలుగొడ్డు విమలదేవి చిత్ర పటానికి పుష్పాలను సమర్పించి నివాళి అర్పించారు.వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు,కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్,పోషాల పద్మ,మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు,మాజీ కార్పొరేటర్లు కేడల పద్మ,జన్ను రవి,బాసాని శ్రీనివాస్,కాంగ్రెస్ నేతలు గోరంటల రాజు,కరాటే ప్రభాకర్,బోలుగొడ్డు శ్రీనివాస్,పోషాల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# చర్ల ప్రెస్ క్లబ్ లో చేరిన ఐదుగురు నూతన సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పూజారి గూడెం గ్రామ సరిహద్దులోని మామిడి తోటలో చర్ల ప్రెస్ క్లబ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్వేచ్ఛ క్లబ్ గౌరవ అధ్యక్షులు సుదర్శన చారి. కోశాధికారి,జె సత్యనారాయణ తోపాటు మరో ముగ్గురు జర్నలిస్టులు హాజరై చర్ల ప్రెస్ క్లబ్ లో చేరారు.చర్ల ప్రెస్ క్లబ్ లోకి కొత్తగా వచ్చిన ఐదుగురు జర్నలిస్టుల సీనియారిటీని,అనుభవాలను పరిగణలోకి తీసుకొని కొత్తగా ప్రెస్ క్లబ్బులో చేరిన ఎస్.రుషి కుమార్ ను ఉపాధ్యక్షునిగా,ఎం.వీరాచారికి సహాయ కార్యదర్శిగా,జె సత్యనారాయణ నుఉప కోశాధికారిగా నియమించడం జరిగింది.అలాగే వారికి తగు సూచనలు చేసి, ప్రెస్ క్లబ్ నిర్వహణలో సరైన మార్గదర్శకాలు సూచించడం జరిగింది.

## శ్రీ భావనాఋషి భద్రావతి స్వామి వారి రథోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రం లో బుధవారం సాయంత్రం ఐదు గంటలకు బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ భావనాఋషి భద్రావతి స్వామి వారి రథోత్సవం చౌటుప్పల పట్టణ పురవీధుల గుండా అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. రథోత్సవంలో దేవాలయ చైర్మన్ గోశిక నరసింహా ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం బడుగు సుజాత ప్రధాన కార్యదర్శి గోశిక బావనాఋషి పాలకవర్గ సభ్యులు గోషిక పూర్ణచందర్ రుద్ర యాదగిరి పావని రామకృష్ణ అప్పం జనార్దన్ నోముల శ్రీలత చించు రాజు ధర్మకర్తలు బడుగు లక్ష్మయ్య బడుగు శ్రీరాములు వనం ధనంజయ వార్డు మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు గోశిక వినయ్ కుమార్ యశ్వంత్, కౌశిక్ భాస్కర్ గోశిక బాలరాజు భజన మండలి సభ్యులు గోషిక బిక్షపతి పోలోజు రాజు వెంకటాచారి బడుగు సావిత్రి మహిళా భక్తులు గోశిక వెంకటలక్ష్మి గోషిక సులోచన పులిపాటి పుష్పలత సురేపల్లి లలిత పోలోజు కళావతి ప్రమీల మరియు గోషిక బాల నరసింహ సంగమేశ్వర్ దోర్నాల శంకరయ్య పోలోజు నరసింహ చారి గోశిక వెంకటేశం మరియు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంలో జయప్రదం చేశారు ఈ రథోత్సవ కార్యక్రమమును గోశిక ధనంజయ లక్ష్మీ దంపతులచే ప్రారంబించడం జరిగినది.

## శిష్యులు ఎదిగినప్పుడే గురువుల జన్మకు సార్థకత.

కొంపెల్లి దశరథ ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 6) సూర్యాపేట:



విద్యార్థి దశలో ఒదిగి ఉన్నపుడే మాత్రమే జీవితంలో ఎదుగుతారని అలా ఎదిగినవాడే డాక్టర్ దారావత్ రాజేష్ అని గాయకుడు, విద్యావేత్త, భవిష్య విద్యాసంస్థల డీన్ కొంపెల్లి దశరథ అన్నారు.తాను గతంలోపనిచేసిన లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో మోతే మండలం లక్ష్మి నాయక్ తండాకు చెందిన ధరావత్ రాజేష్ ఇంటర్మీడియట్ చదివి ఎంబిబిఎస్ సీటు సంపాధించి మెడిసిన్ చేసి ఆతర్వాత ఉన్నత చదువులు చదివి నేడు తన సొంత మండ లానికే మెడికల్ ఆఫీసర్ గా వచ్చిన విషయాన్ని తెలుసు స్వయంగా హైద్రా బాద్ నుండి సూర్యాపేట కు విచ్చేసి ఎంతో ఎత్తు ఎదిగిన చిన్న నాటి తన ప్రియ శిష్యుణ్ణి న్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేష్ చదివే రోజుల్లో ఎంతో వినయంగా ఉండేవాడని అతని సంస్కారాన్ని చూసి నేను, నా సహచర అధ్యాపకులు కరస్పాండెంట్ తుక్కని మన్మధ రెడ్డి ఇతను జీ వితంలో ఎంతో ఎత్తు ఎదుగుతారని ఊహించామని, అట్టి కలను నిజంచేసిన రాజేష్ నేటి విద్యార్థి లోకానికి ఆదర్శ నియుడని అన్నారు. సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులు గా పనిచేసిన దశరథ సార్ జీవితంలో గొప్పగా ఎదిగి మనం బతుకుతూ కొంతమందికి తోడ్పాటు అందించినప్పుడే జీవితానికి సార్థకత ఉంటుందని చెప్పిన మాటలు నా మీద ఎంతో ప్రభావం చూపాయని అందుకే వైద్యరంగాన్ని ఎంచుకొని నా వంతు ప్రజలకు సేవ చేసి జన్మభూమి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్య విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటర్ ఎన్.చంద్రశేఖర్ సూర్యాపేట ఏజీఎం నామాల గురుమూర్తి నల్గొండ ఏజిఎం వీరేష్ వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ డివిజన్ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 06 (ప్రజాగొంతుక):



చందానగర్ సర్కిల్ పరిధిలోని ఆయా డివిసజన్ లలో నెలకొన్న పలు సమస్యలు, పెండింగ్ పనులు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలోని డివిజన్ల లలో అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ,చేపట్టవలసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ, అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యల పై సమీక్షా సమావేశం జరపడం జరిగినది. రోడ్లు, నాలా నిర్మాణ పనులు, పార్క్ లు ఏవైతే పెండింగ్ లో ఉన్నవో వాటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే పనులు చెప్పట్టాలని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. యుద్దప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే శ్రీ ఆరెక పూడి గాంధీ అదేశించడం జరిగినది. పనులలో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని ,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని ,శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని %ూాజ% చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జిహెచ్ఎంసి అధికారులు ఈఈ రాజు, డీఈ లు దుర్గాప్రసాద్, శ్రీదేవి, ఏఈలు ప్రశాంత్, సంతోష్, సంతోష్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనాన్ని ప్రారంభించిన

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లి

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని శాసన సభ పతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా, ఇంటి స్థలం ఉన్నప్పటికీ పట్టాలు లేని నిరుపేదలకు వారం రోజుల్లోనే ముఖ్యమంత్రితో చర్చించి పట్టాలు అందించేందుకు తన బాధ్యతగా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.బుధవారం, రాజేంద్రనగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, హిమాయత్ సాగర్ వద్ద ఫిల్టర్ బెడ్ ను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.అంతేకాకుండా, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవన సముదాయాన్ని 12.80 కోట్ల రూపాయలతో నిర్మించి, దానిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ మేయర్లు బుర్ర మహేందర్ గౌడ్, లతా ప్రేమ్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు శ్రీలత సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, పార్టీ నేతలు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి "నీరజ్" ఆత్మహత్యకు కారణమైన శాస్త్ర ప్రిన్సిపల్ ను తక్షణమే అరెస్ట్ చేయాలి

తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం



షాద్ నగర్ పట్టణంలోని శాస్త్ర స్కుల్ యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేసి పాఠశాల ప్రిన్సిపల్ ను అరెస్టు చేయాలని తెలంగాణ అసైన్డ్ భూమి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ..పట్టణంలో ఆయా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సమయాలకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహించి విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ మనోవేదనకు కారణం అవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని సదరు పాఠశాలల అనుమతులను రద్దుచేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్ర పాఠశాల విద్యార్థి నీరజ్ ఆత్మహత్యపై పూర్తిగా విచారణ చేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల విద్యార్థి ఆత్మహత్యకు గురయ్యాడని ఓ కుటుంబం కన్నీటికి కారణమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠినమైన చర్యలు చేపట్టాలని కొన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యా కేంద్రాలను వ్యాపార కేంద్రాలుగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా ముంచేస్తున్నాయని ఆరోపించారు..

## శ్రీ శ్రీ బంగారు మశమ్మ అమ్మవారి నెల పూజ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఫిబ్రవరి 06:-



చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలోని నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ బంగారు మశమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవం ప్రారంభం నలభై దినములు పూర్తయిన సందర్భంగా బంగారు మశమ్మకు నెల పూజ కార్యక్రమం ఘనంగానిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గారి లావణ్య, జగ్గారి శ్రీధర్ రెడ్డి, జగ్గారి శ్రీకాంత్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, లు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం మేకపోతుతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. బంగారు మైసమ్మ తల్లి అంటూ అమ్మవారిని ప్రార్థించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు ఆలయ కమిటీ దాతలు ఏర్పాటు చేశారని తెలిపారు. గ్రామస్తులను మీ మొక్కులు అమ్మవారికి చెల్లించుకోవచ్చని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్న భోజనం కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండలంలోని రాములపల్లి, ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో త్రాగునీటి సరఫరా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం లో భాగంగా మంచి నీటి బావులను, నీటి ట్యాంక్ లను, చేతి పంపులను %వీూా% గారు గ్రిడ్ %ూాజు% సూర్యతేజ గారితో కలిసి పరిశీలించి ఏమైనా గేట్ వాల్ సమస్య లు, పైప్ లైన్ లికేజీ లు ఉండకుండా చూడాలని రాబోయే వేసవి కాలం దృష్ట్యా మంచి నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో %వీూణా% గారు సమావేశం ఏర్పాటు చేసి ఉపాధి హామీ పనులు, ప్రజాపాలన ఇందిరమ్మ ఇల్లు మరియు రేషన్ కార్డులు,ఆత్మీయ భరోసా, నర్సరీ నిర్వహణ, మోడల్ కోడ్ అఫ్ కండక్ట్, టాక్స్ కలెక్షన్స్,తదితర అంశాలపై సమీక్ష చేసి సలహాలు సూచనలు చేయడం జరిగింది ముఖ్యంగా నర్సరీలో షేడ్ నెట్ ఏర్పాటు, ప్రైమరీ బెడ్లు మరియు విత్తనాల మొలక శాతం పై దృష్టి సారించాల్సి ఉంది అలాగే సెగ్రిగేషన్ షెడ్ నిర్వహణ మరియు విజిబుల్ క్లీన్ నెస్ పై చర్చించారు, 100/%టాక్స్ కలెక్షన్స్ పూర్తి చేయాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో %వీూా%, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తన్నీరు హరీష్ రావు నుకలిసినబీఆర్ఎస్విప్లు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్ర శాసనసభ భారత రాష్ట్ర సమితి పార్టీ విప్ లు నియమించబడిన సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ మంత్రి సత్యవతి రాతోడ్ లు గురువారం మర్యాద పూర్వకంగా సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును కలిశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకుంటూ, చట్టసభలలో పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పని చేస్తామని తెలిపారు. ప్రజాసేవకు ఈ పదవి మరింత మార్గదర్శకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం హరీష్ రావు, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్,మాజి మంత్రి సత్యవతి రాథోడ్ లకు తన శుభాకాంక్షలు తెలియజేసి అవకాశం కల్పించిన కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ శ్రేయస్సు కోసం బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.

# డ్రాఫ్ట్ యుజిసి రెగ్యులేషన్స్ 2025 ను వ్యతిరేకిస్తూ ఆరు రాష్ట్రాల తీర్మానం

**బెంగళూరు సమావేశంలో పాల్గొన్న ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-**






విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారాలకు గండికొడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన డ్రాఫ్ట్ యుజిసి రెగ్యులేషన్స్–2025 ను నిర్ద్వందంగా వ్యతిరేకిస్తున్నట్టు రాష్ట్ర ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. బుధవారం నాడు బెంగళూరులో జరిగిన ఆరు (బిజెపీయేతర) రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖను నిర్వహిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి బదులుగా ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణా, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ ల విద్యామంత్రులు, ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను ఆయన వెల్లడించారు. "ఇప్పటిదాకా విశ్వవిద్యాయాల ఉపకులపతుల నియామకాన్ని చీఫ్ సెక్రటరీ సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ చేపట్టేది. అసలు రాష్ట్రానికి సంబంధమే లేకుండా విసిల నియామకం చేపట్టేలా డ్రాఫ్ట్ రూపొందించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఉన్నత విద్యకు తెలంగాణా ఏటా రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తోంది. అవసరమైన చోట కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తోంది. ఉన్నత విద్యలో పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు అండగా నిలుస్తోంది" దీన్ని ప్రోత్సహించాల్సింది. పోయి ఆటంకాలు కల్పించడమేమిటని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు. ఉప కులపతులుగా పరిశ్రమల అధిపతులను,బ్యూరోక్రాట్లను,బయటి వ్యక్తులను నియమించే అవకాశాన్ని కల్పించాలన్న డ్రాఫ్ట్ రెగ్యులేషన్ లోని ప్రతిపాదన పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేసారు. ఉన్నత విద్యా సంస్థల్లో మూడు వేల మంది విద్యార్థులుంటేనే గ్రేడింగులు ఇస్తామని, ఉన్నత గ్రేడ్లు వస్తేనే కేంద్ర ప్రోత్సాహకాలు అందుతాయన్న ప్రతిపాదనను కూడా శ్రీధర్ బాబు వ్యతిరేకించారు. ఇది ప్రైవేటు యూనివర్సిటీలు, డీమ్డ్ యూనివర్సిటీలకు మేలు కలిగించే చర్య అని ఆరోపించారు. బిఏ, బికాం, బిఎస్సీ, బిబిసి లాంటి అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ప్రవేశ పరీక్షల ద్వారా విద్యార్థులను ఎంపిక చేయాలనడం పేదలను ఉన్నత విద్యకు దూరం చేసే ఆలోచనగా ఆయన అభివర్ణించారు. దేశ సరాసరి 'గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో' కేవలం 28 శాతం మాత్రమే ఉంది. అంటే ఉన్నత విద్య చదవాల్సిన వయసులో ఉన్న యువతలో నూటికి 28 మంది మాత్రమే కళాశాలల్లో చేరుతున్నారు. ఈ రేషియోను పెంచాలంటే ఎంట్రన్సులలాంటి ఆలోచనలు ఆటంకాలు సృష్టిస్తాయని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇప్పటిదాకా వైస్ ఛాన్సలర్ల పదవీకాలం 3 సంవత్సరాలు ఉండగా యుజిసి రెగ్యులేషన్స్ లో 5 ఏళ్లకు పెంచాలని ప్రతిపాదించడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. "జాతీయ విద్యా విధానం (ఎన్.ఇ.పి)– 2020 ను రాష్ట్రాలు అమలు చేయాలని పేర్కొనడం చాలా సమస్యలను తీసుకొస్తుంది. డిగ్రీ కోర్సులకు ఏడాదిలో రెండు సార్లు అడ్మిషన్లు నిర్వహించాలంటే సిబ్బంది కొరత, మౌలిక సమస్యలు ఉంటాయి. ఒకే విద్యార్థి ఏక కాలంలో రెండు కోర్సులు చదవొచ్చన్న ప్రతిపాదన అమలు విషయంలో రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకుని మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు కేంద్రం ప్రోత్సాహకాలు అందజేయాలి. గ్రేడింగులకు అర్హత పొందకున్నా, జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయకున్నా యుజిసి నిధులను విడుదల చేయమని పేర్కొనడం బెదిరింపు చర్యగా భావించాల్సివస్తోందని, ఆన్లైన్, కరెస్పాండెన్స్ కోర్సులకు అనుమతులివ్వమని చెప్పడం విద్యార్థులకు నష్టం కలిగిస్తుందని" అని శ్రీధర్ బాబు తెలిపారు. డ్రాఫ్ట్ యూజిసి రెగ్యులేషన్లు రాష్ట్రానికి అమోదయోగ్యంగా లేవని సిఎం రేవంత్ రెడ్డి కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు ఇప్పటికే అధికారికంగా లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. విద్యకు సంబంధించిన ఏ ప్రతిపాదనలైనా రాష్ట్రాల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే రెగ్యులేషన్లు రూపొందించాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేసారు. యుజిసి రెగ్యులేషన్స్ –2025 లోని 15 అంశాలను వ్యతిరేకిస్తూ, అమలును నిలిపివేయాలని రాష్ట్రాల విద్యామంత్రులు, ప్రతినిధుల సమావేశం ధర్మేంద్ర ప్రధాన్ ను కోరుతూ తీర్మానం చేసింది. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఎ. శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలక్రిష్ణారెడ్డిలు హాజరయ్యారు.



## కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న

మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

కల్వకుర్తి పట్టణంలో, మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఈ నెల 13వ తేదీన ఆమనగల్ పట్టణంలో జరిగే రైతు దీక్షను కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఉప్పల వెంకటేష్ పిలుపునిచ్చారు.ఈ రైతు దీక్షలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు, అందుకే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా దీక్షను ఏర్పాటు చేయడం జరిగింది.ఫిబ్రవరి 13, 2025 ఉదయం 11 గంటల వరకు ఆమనగల్ పట్టణానికి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, రైతు సంఘాల నాయకులు మరియు ప్రజలు పార్టీ పిలుపు మేరకు తరలిరావాలని ఉప్పల వెంకటేష్ పిలుపునివ్వడం జరిగింది.

## ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి

నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గంగాపురం రాజేందర్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



సమాచార హక్కు చట్టం పై అందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులకు ఉండాలని గంగాపురం రాజేందర్ అన్నారు. గురువారం నాడు అచ్చంపేట పట్టణంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి అధ్యక్షులు సభ్యులు కలిసి ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి న్యాయవాది గంగాపురం రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన వ్యవస్థను జవాబు దారితనంతో అవినీతి రహితంగా పని చేయాలంటే ప్రజలు తమ బాధ్యతను సక్రమంగా పోషించాలని అని ఆయన కోరారు.ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందని ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి వారిని చైతన్య పరిచి సహ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని సభ్యులను కోరారు. కొన్ని ప్రభుత్వాలు ఈ సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అజీజ్, కోశాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కటకం శ్రీనివాస్ కు 60,000/–, కేతావత్ మంగమ్మ కు 22,500/–,ఎండి బషీర్ కు 60,000/–ల చెక్కులు అందజేశారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గ మాట్లాడుతూ..నియోజకవర్గం ప్రజలకు సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతగానో సహాయపడుతుందని కొనియాడారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం ప్రజాపాలన ముందుకు వెళ్తుందన్నారు.అనంతరం రోజువారి కార్యచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసారు..ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు..వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు..నియోజకవర్గం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో అవిజ జేమ్స్, అమర్ బాబు, ధరణి, మధు యాదవ్, భరత్, మోతే శీను, సంజీవ్, టైగర్ రాములు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సారు మాటలతో నాకు ఆత్మ విశ్వాసం పెరిగింది

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారయణపురం మండలంలోని కంకణలగూడెం గ్రామంలో పదో తరగతి విద్యార్థుల కోసం ఉదయం 5 గంటలకు వెళ్లి ఇంటి తలుపు తట్టిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు.ఆ కుటుంబం ఊహించని అతిథి ఇంటి తలుపు కొట్టాడు.తెల్లవారుజామున విద్యార్థి ఇంటికెళ్లి డోర్ కొట్టి విద్యార్థిని నిద్రలేపిన యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు భరత్ చంద్ర చారి అంటూ విద్యార్థిని పిలుచుకుంటూ విద్యార్థి ఇంటికి వెళ్లి నేను జిల్లా కలెక్టర్ ని వచ్చాను ఎలా చదువుతున్నారు అంటూ విద్యార్థి, తల్లిదండ్రులతో ముచ్చటించారు.కలెక్టర్ స్వయంగా ఇంటికి రావటం నమ్మలేక పోతున్నామంటూ కుటుంబ సభ్యుల ఆనందం వ్యక్తం చేశారు.కలెక్టర్ సారు మాటలతో ఆత్మ విశ్వాసం పెరిగిందని బాగా చదివి పోలీస్ ఆఫీసర్ అవుతానని ధీమాగా చెప్పిన విద్యార్థి.కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు. కుటుంబ ఇబ్బందులను గమనించి వారికీ ఆర్థిక సహాయం చేశారు.విద్యార్థికి నా సొంత ఖర్చులతో పదవ తరగతి ఎగ్జామ్స్ వరకు ప్రతి నెల 5000 వేలు ఇస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు..ఫిబ్రవరి నెల 5000 రూపాయలు విద్యార్థి కి ఇచ్చిన కలెక్టర్.విద్యార్థికి చదవడానికి ఒక చైర్, రైటింగ్ పాడ్ గిఫ్ట్ ఇచ్చారు.10వ విద్యార్థికి మైలురాయి అంటూ గుర్తుచేసిన యాదాద్రి కలెక్టర్ హనుమంతరావు.

## ఆకుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 06 (ప్రజాగొంతుక):



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని, ఇది పేదల బడ్జెట్ అని పలువురు బీజేపీ నాయకులు అన్నారు.
మియాపూర్‌లోని ఆర్‌బీఆర్లో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు. బీజేపి ఓబీసీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రాష్ట్ర మాజీ కౌన్సిల్ మెంబర్ కలివేముల మనోహర్, రంగారెడ్డి జిల్లా గీత సెల్ కన్వీనర్ టి రవి గౌడ్, ఎస్టి మోర్చా జిల్లా జనరల్ జనరల్ సెక్రెటరీ విజేందర్ సింగ్ , డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆకుల మహేష్ , మాణిక్యరావు, రంగారెడ్డి జిల్లా అర్బన్ కౌన్సిల్ సభ్యుడు చాడ కిరణ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేష్ ముదిరాజ్, కోడెల ప్రసాద్ రాఘవేంద్ర , మన్యం , డేవిడ్ , వెంకట్ శీను , రాము , రాహుల్ , మహేష్ యాదవ్ , ముఖేష్ గౌడ్ , భాషా పతి , చందు నాగేశ్వరరావు , సూర్య నాయక్ , అప్పారావు , ప్రభాకర్ , రమేష్ , అభిషేక్ పాల్గొన్నారు.

# సెల్లార్లు తవ్వి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నబిల్డరు

**శేరిలింగంపల్లి ప్రతినిది ఫిబ్రవరి 06 (ప్రజాగొంతుక):**



చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష హిల్స్ గేట్ నెంబర్ 1 పక్కకు దాదాపు ఒక సంవత్సరం నుంచి సెల్లార్ తవ్వి నత్తనడకన పని చేస్తున్నాడు ప్రజలకు సంబంధించిన 30 ఫీట్ల రోడ్డు దాదాపు 15 ఫీట్ల వరకు సెల్లార్లోకి పడిపోయింది పడిపోయిన స్థలంలో డ్రైనేజీ పైపు కూడా ఉన్నది నిత్యం వేలాదిమంది తిరిగే ఈ రోడ్డులో ముఖ్యంగా పొద్దున్నే స్కూల్ బస్సులు చిన్న చిన్న పిల్లలను తోలుకొని చిన్నారి పిల్లల తల్లి దండ్రులు స్కూటీ ల మీద పిల్లలను స్కూళ్లకు దించి వస్తుంటారు ఇదే రోడ్డు గుండా ఎక్కడైతే సెల్లార్లోకి రోడ్డు పడిపోయిందో అక్కడ ఎలాంటి సేఫ్టీ లేదు ఒక పచ్చ బట్ట కట్టినారు తెలియక రోడ్డు ఉందనుకొని వెళ్లినచో బస్సు సెల్లార్ లోకి పడిపోయే అవకాశం ఎంతైనా ఉంది ఎంతో మంది ప్రజలకు ప్రాణహాని జరిగే అవకాశం కనిపిస్తుంది అని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మిద్దెల మల్లారెడ్డి తెలిపారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ తమ కుర్చీని విడిచి ప్రజలలో తిరిగి ఎక్కడైతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న సెల్లార్ లను వెంటనే కూడిపేసి ప్రజలకు న్యాయం చేయగలరని నేను జోనల్ కమిషనర్ గారిని డిమాండ్ చేస్తున్నాను మరియు పక్కనే ఐదంతస్తుల బిల్డింగ్ కూడా ఉంది ఆ బిల్డింగు ప్రహరీ గోడ కూడా సెల్లార్ లోకి పడిపోయింది ఇట్టి బిల్డింగ్ కు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున వెంటనే పరిశీలించి బిల్డర్ పైన చర్య తీసుకుని సెల్లార్ ను పూడ్చివేయగలరని కోరుతూ గత మూడు నాలుగు రోజుల క్రితం హైదరాబాదులో సెల్లార్ లో పడి ముగ్గురు చనిపోయిన విషయం కూడా తమరికి తెలుసు ఇతనికి సెల్లార్ అనుమతులు ఉన్న కానీ సెల్లార్ కు సంబంధించి అతని ప్లాటు చుట్టూ 10 ఫీట్లు వదిలి సెల్లార్ తోవ్వాలి కానీ ఒక ఇంచ్ కూడా వదలకుండా తోవ్వాడు ఇన్ని విధాల నష్టం జరుగుతుంది కాబట్టి ప్రమాదాలు జరగక ముందే ప్రమాదాన్ని పసిగట్టి ప్రమాదం జరగకుండా నిలుపుదల చేసిన వారే న్యాయమైన అధికారి అని ప్రజలు కోరుతున్నారు కావున జోనల్ కమిషనర్ వెంటనే పరిశీలించి తగు చర్య తీసుకోగలరని బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు.



# ఆర్థిక సహాయం అందించిన భారాస సీనియర్ నాయకులు రాజు రెడ్డి

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన దేవరబోయిన సత్తయ్య ఇటీవలే మరణించారు.గ్రామానికి చెందిన భారాస సీనియర్ నాయకులు పాశం రాజు రెడ్డి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,మానవత దృక్పథంతో వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూపాయలు 5 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించినందుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరబోయిన ఆంజనేయులు,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావాలను ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలి

శ్రీ శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామి. కుల్కచర్ల, ప్రజా గొంతుక(ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పెద్ద అంతారం గ్రామానికి మానవతా మూర్తి సత్య ధర్మ పురోహితులు, ఆధ్యాత్మిక వేత్త,నారాయణ పేట్ జిల్లా అంబాజీ క్షేత్రం శ్రీ శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామి దర్శనమిచ్చారు.ఆక్సిడెంట్ బాధితుడు దగ్గుల సురేష్ పిలుపు మేరకు పెద్ద అంతారం గ్రామం ప్రజలు పూర్వజన్మ పుణ్యాన స్వర్గయుక్తులు అయ్యారు.తర్వాత ఆధ్యాత్మిక మాత్యులు హిందూ ధర్మ ఉత్తమ ప్రభోధకులు శ్రీ శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామి వారికి అథితి మర్యాదలతో పెద్ద అంతారం గ్రామం తరుపున దగ్గుల సురేష్ దంపతులు పాదపూజ చేసి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ నేటి సమాజంలో ఉన్న యువత హిందూ ధర్మాన్ని కాపాడుతూ హిందూ ధర్మ రక్షణ కొరకై పాటుపడాలని సందేశం ఇచ్చారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు హిందూ ధర్మాన్ని తుచ తప్పకుండ పాటించినప్పుడే దైవం మిమ్మల్ని దర్మం వైపు నడిపిస్తాడని యువతకు సనాతన హిందూ దర్మం గురించి సూచించారు. భారతదేశంలో ప్రజలంతా మానవతా హృదయంతొ మన హిందూ ధర్మ దేవతలను భక్తి శ్రద్దలతో పూజించిన నాడే దేశ ప్రజలకు సనాతన ధర్మాన్ని పాటించే శక్తిని భగవంతుడు ప్రసాదిస్తాడని తెలిపారు.అప్పుడు మాత్రమే దేశంలోని యువతకు,ప్రజలకు దైవ చింతన పట్ల మానసిక ప్రశాంతత లభించి ఆధ్యాత్మిక భావాలు పెంపొందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగులయ్య, కుల్కచర్ల మండల దళిత సంఘం నాయకులు నాగని వెంకట్ రాములు, కాముని పల్లి వెంకటయ్య,నాగని ఎల్లయ్య,బిచ్చన్న,సాలెటి రవికుమార్,జెట్టిగల్ల వెంకట్,బైండ్ల రాంచందర్,దొమ్మ బాబు,నాగని ఆంజనేయులు, ఘంటసాల పెంటయ్య,కొమ్ము శ్రీనివాస్,తుప్పలి వెంకట్ రాములు,మొగులయ్య,పోతగాళ్ల గోపాల్, వెంకటయ్య,బాలకృష్ణ,దండు వెంకటేష్,హన్మంత్,అంతారం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దేవాలయం పార్కింగ్ నియంత్రణ పై శాశ్వత పరిష్కారానికి పగడ్బందీగా చర్యలు

జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏడుపాయల దేవాలయం పార్కింగ్ నియంత్రణకు శాశ్వత పరిష్కారం, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జాతర నిర్వహణకు శాఖల వారీగా కార్యచరణ పై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దేవాలయం ఆదివారం రోజు భక్తులు తండోపతండాలుగా అమ్మవారి దర్శనానికి విచ్చేస్తారని పార్కింగ్ నియంత్రణ చాలా కష్టతరమైతున్న తరుణంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు,అనంతరం రానున్న మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయల జాతర నిర్వహణ ఏర్పాట్లపై శాఖల వారీగా నిర్వహించే కార్యక్రమాలపై సమగ్ర కార్యచరణ తయారు చేసి సోమవారం లోగా సమర్పిస్తే అటువంటి నివేదికలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాల ప్రారంభ పూజా కార్యక్రమాలను విజయవంతం చేయాలి

గోశాల ప్రారంభ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఆలయ అభివృద్ధి కమిటీ
ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 6) సూర్యాపేట:



జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 10 సోమవారం నుంచి 12వ తేదీ బుధవారం వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్షులు కర్నాటి రవి పిలుపునిచ్చారు. గురువారం శ్రీ సాయి మందిరంలో గోశాల ప్రారంభ కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి సందర్భంగా వారు మాట్లాడుతూ గోశాల ప్రారంభోత్సవంలో భాగంగా ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు గణపతి, రుద్ర, చండి, సుదర్శనహోమాలు, శివ కళ్యాణం, అనఘాదేవి సమేత అనఘస్వామి వ్రతం, గోమాత వృషభ కళ్యాణ పూజా కార్యక్రమాలు నిర్వహించి గోశాల ప్రవేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివరెడ్డి కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, పోతుగంటి వెంకటేశ్వర్లు యాదా కిరణ్, బొమ్మిడి శ్రీను, ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి విశ్వేశ్వరశర్మ, గంగాధరశర్మలు పాల్గొన్నారు.


# బచ్చన్నపేట మండలంలో చెరువులు, కుంటలు నింపాలి..

## సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఫిబ్రవరి నెలలోనే ఎండలు మొదలై పంట పొలాలు ఎండి రైతుకు భారీ నష్టం వాటిల్ల పోతుందని సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో గుడి చెరువుతోపాటు పలు చెరువులు కుంటలు, నీళ్లు లేక ఎండిపోయి రైతులు ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిండుకుండలా చెరువులు నిండి, రైతులకు పంటలు పండి రైతు రాజు లాగా రైతు రాజ్యం నడిచిందని అన్నారు. ప్రక్కన ఉన్న మండలం ఆలేరులో చెరువులు కుంటలు నిండుకుండల మారింది. బచ్చన్నపేట మండలం కు చుక్క నీరు లేకుండా నీళ్లను తరలిస్తున్నరు. ఇక్కడి రైతుల గురించి ఆలోచించే నాధుడే లేడని అన్నారు. ఇక్కడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉండడంతో, కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయం తో నీళ్లను ఇవ్వడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులోకి నీళ్లు నింప లేక పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.

# వార్త విలేఖరి ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్.




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండల కేంద్రంలో వార్త జాతీయ దినపత్రిక విలేకరి చెరుకు శంకరయ్య యొక్క తండ్రి చెరకు రాజవీరు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో గురువారం 3వ రోజు సందర్భంగా రాజవీరు చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ అలాగే రాజావీరు కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి కుమారులు వార్త విలేఖరి శంకరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వాస్, మహేష్, వీరస్వామి, పృధ్వీరాజ్ లతోపాటు వారి కోడల్లను కూతులను అల్లులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాం మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ తో పాటు సూత్రాల శ్రీనివాస్ సూత్రాల రవి రజక సంఘం అధ్యక్షులు మేడిచెల్మిల చంద్రయ్య సూత్రాల స్వామి చెరుకు సదానందం చెరకు సదయ్య రామడుగు వెంకటేష్ రామడుగు ఓదెలు శాతల్ల విష్ణు ఇతర రజక సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జంజాల దయాకర్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక/జనగామజనగామ పట్టణానికి చెందిన జంజాల దయాకర్ జన్మదిన వేడుకలు పట్టణంలో శ్రేయోభిలాషుల మధ్యన గురువారం జనగామ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జంజాల దినకర్, జంజాల కమలాకర్, జంజాల నాని,బక్క మారయ్య, బోనాసి అంజయ్య, బోనాసి ప్రశాంత్,బక్క నరేష్,యాకుబ్,శ్రీకాంత్, గాడిపల్లి కమలాకర్ చింటూ ఉస్మాన్,జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.